# వ్యవసాయ రంగం

సాధారణంగా ఏ ఆర్థిక వ్యవస్థ అయినా స్థూలంగా మూడు రకాలైన ఆర్థిక కలాపాలతో పని చేస్తూ ఉంటుంది. ఒకటి వ్యవసాయ, రెండు పరిశ్రమలు, మూడు సేవలు. ఈ మూడు రంగాల్లో వ్యవసాయ రంగం అత్యంత కీలకంగా ఉండి, ప్రధాన రంగంగా ఉంటుంది. కాబట్టే వ్యవసాయ రంగాన్ని ''ప్రాథమిక రంగం'' అని కూడా అంటారు. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందిన దేశాల్లోనే గాక అభివృద్ధి చెందుతున్న దేశాల్లో కూడా ప్రాధాన్యత కలిగి ఉండి ఆయా దేశాలకు మూలాధారమైన అవసరాలను సమకూర్చుతూ ఉంటుంది. అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక చరిత్రను పరిశీలించినట్లయితే వారి పారిశ్రామిక ప్రగతికి మూలాధారం వ్యవసాయ రంగమేనని తెలుస్తుంది. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందితే రెండవ రంగమైన పరిశ్రమలకు తగిన, అవసరమైన ఉత్పాదితాలను సమకూర్చుతుంది. ఇలా వ్యవసాయరంగ సహకారంతో అభివృద్ధి చెందిన పారిశ్రామిక రంగం తిరిగి వ్యవసాయ రంగం అభివృద్ధికి ఒక 'ఇంజన్'లా పని చేస్తుంది. ఆర్థికాభివృద్ధి తరువాత దశల్లో ఈ రెండు రంగాలు పరస్పరం ఒక దాని మీద మరొకటి ఆధారపడుతూ తమకు తాము అభివృద్ధి చెందుతూ ఉంటాయి. ఇలా వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం అభివృద్ధికి ప్రయోజనకారిగా పని చేస్తూ ఉంటుంది. అదే విధంగా ఆర్థిక వ్యవస్థ ప్రగతికి కూడా తోడ్పడుతుంది.

**వ్యవసాయ రంగం–ఉద్యోగిత:** భారత ఆర్థిక వ్యవసాయ రంగం వెన్నెముక. మొత్తం శ్రామిక జనాభాలో వ్యవసాయ రంగం వాటా 1901లో 71.7% ఉండేది. ప్రస్తుతం 56.7% తగ్గింది.

**ప్రాథమిక రంగంలోని శ్రామిక జనాభా శాతం :** (వ్యవసాయ రంగం కల్పించే ఉపాధి శాతం)

| సంవత్సరం | వ్యవసాయ రంగం కల్పిస్తున్న ఉపాధి శాతం |
|---|---|
| 1901 | 71.7% |
| 1951 | 72.1% |
| 1961 | 72.2% |
| 1971 | 72.1% |
| 1981 | 66.4% |
| 1991 | 64.9% |
| 2005-06 | 58.4% |
| 2009-10 | 56.7% |

1901 సంవత్సరం నుంచి గమనించినట్లయితే ప్రాథమిక రంగం కల్పించే ఉపాధి క్రమంగా తగ్గుతుంది. అంటే భారతదేశ జనాభా వ్యవసాయ రంగం నుంచి వ్యవసాయేతర రంగాలకు మరలుతున్నారు. ఇది దేశానికి శుభపరిణామం. జీవనాధార రంగం అయినా వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక, సేవల రంగం వైపు

ప్రజలు వెళ్ళడం వలన ఆర్థిక వృద్ధి రేటు వేగవంతం అవుతుంది. ప్రచ్ఛన్న నిరుద్యోగం తగ్గుతుంది.

**స్థూల దేశీయ ఉత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా: (స్థూల దేశీయ ఉత్పత్తిలో వాటా):** వ్యవసాయ రంగం దానితో బాటు అనుబంధ రంగాలైన అడవులు, చేపల పెంపకం, గనుల తవ్వకాలు, ఇతర అనుబంధ రంగాలతో కలిసి మన దేశ స్థూల జాతీయ ఉత్పత్తికి ప్రముఖస్థానాన్ని చేకూర్చుతుంది.

**భారతదేశ స్థూల దేశీయ ఉత్పత్తిలో వ్యవసాయరంగం వాటా : (1999 – 2000 ధరలలో)**
**(ఉత్పత్తి కారకాల ధరల వద్ద – At Factors Cost)**

| సంవత్సరం | జీడీపీలో వ్యవసాయ రంగం వాటా (శాతంలో) |
|---|---|
| 1950-51 | 56.7% |
| 1960-61 | 52.5% |
| 1970-71 | 46.0% |
| 1980-81 | 39.9% |
| 2000-01 | 34.0% |
| 2005-06 | 20.6% |
| 2006-07 | 19.8% |
| 2007-08 | 17.1% |
| 2009-10 | 14.6% |

పై పట్టికను పరిశీలించినట్లయితే వ్యవసాయ రంగం వాటా స్థూల దేశీయ ఉత్పత్తికి (GDP) క్రమంగా తగ్గుతుంది. సాధారణంగా ఏ దేశంలోనైనా ఆర్థికాభివృద్ధి జరుగుతూ ఉంటే వ్యవసాయ రంగం మీద ఆధారపడడం తగ్గిపోవడం, తయారీ, సేవల రంగాలు వేగంగా విస్తరించి వృద్ధి చెందడం జరుగుతూ ఉంది. అభివృద్ధి చెందిన దేశాల తీరుతెన్నులు పరిశీలిస్తే మనకు ఈ విషయం సులభంగా అర్థమవుతుంది.

భారతదేశంలో 72.2% జనాభా గ్రామాల్లో నివసిస్తున్నారు. వారి కొనుగోలు శక్తి వ్యవసాయ రంగం అభివృద్ధిపై ఆధారపడి ఉంటుంది. వ్యవసాయ రంగంలో ఆదాయం పెరిగితే, వ్యవసాయ కూలీల ఆదాయాలు కూడా పెరుగుతాయి.

మన దేశంలోని పరిశ్రమలు చాలావరకు వ్యవసాయాధారమైనవి. అంటే వ్యవసాయ ముడి పదార్థాలపై ఆధారపడి పనిచేసే పరిశ్రమలు. చెరకు, గోధుమ, నూనెగింజలు మొదలగు ముడి పదార్థాల ద్వారా పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందుతుంది. చాలా కుటీర పరిశ్రమలు కూడా పరోక్షంగా వ్యవసాయ రంగం మీద ఆధారపడి ఉన్నాయి.

FAO వారి అంచనాల ప్రకారం భారతదేశం ఆకలి పీడిత దేశం. ప్రపంచంలో 200 మిలియన్ల ఆహార

పుష్టిలేని వారు భారతదేశంలో ఉన్నారు. ప్రపంచంలో మొత్తం తక్కువ బరువున్న పిల్లల్లో 41% మంది ఇండియాలోనే ఉన్నట్లు అమెరికా సంయుక్త రాష్ట్రాల ''హంగర్ టాస్క్‌ఫోర్స్'' చెబుతూ ఉంది. ఇండియాలో ఇలాంటి ప్రజల పరిస్థితి ''ఆహార అభద్రత'' ఏ స్థాయిలో ఉందో తెలియచేస్తుంది. 1971లో ఇండియాలో ఒక రోజుకు తలసరి ఆహార లభ్యత 510.1 గ్రాములుగా ఉండేది. 2007 నాటికి ఈ పరిమాణం 442.8 గ్రాములకు తగ్గిపోయింది. అందువలన ఇండియాలో ఆహార ధాన్యాల ఉత్పత్తిని, తలసరి ఆహార ధాన్యాల లభ్యతను గణనీయంగా పెంచవలసిన అవసరం ఉంది. పైఅంశాలన్నీ కూడా వ్యవసాయరంగం మీదనే ఆధారపడి ఉంటాయి. కాబట్టి మన దేశంలో ''ఆహార భద్రత''ను సాధించాలంటే వ్యవసాయ రంగం అభివృద్ధి చెందవలసిన అవసరం చాలా ఉంది.

ప్రపంచంలోని పండ్లు, కూరగాయల మొత్తం ఉత్పత్తిలో 10% నుంచి 13% వరకు ఇండియాలోనే ఉత్పత్తి అవుతున్నాయి. ప్రపంచంలో మొత్తం మామిడి పండ్ల ఉత్పత్తిలో 50% వరకు ఇండియాలోనే పండుతున్నాయి. ఆంధ్రప్రదేశ్, పంజాబ్, హర్యానా, మహారాష్ట్రలలో నాణ్యవంతమైన వరి, గోధుమలను ఉత్పత్తి చేస్తున్నారు. భారతదేశం నుంచి అనేక వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేస్తున్నారు. సుగంధ ద్రవ్యాలు, చక్కెర, టీ, కాఫీ, ముడి పత్తి, నూనె పిండి, నూలు వస్త్రాలు, జీడిపప్పు, చేపలు, మాంసం, జనుముతో చేసిన ఉత్పత్తులను వివిధ దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. ఎగుమతుల వలన దేశానికి విదేశీ మారక ద్రవ్యం లభిస్తుంది. భారతదేశంలో వ్యవసాయరంగం విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించడంలో ముఖ్యమైన ఆధారంగా ఉండి, విదేశీ వర్తకంలో గణనీయమైన పాత్రను పోషిస్తుంది.

భారతదేశం కూరగాయలు, పాలు ఉత్పత్తిలో ప్రథమస్థానంలోను, పండ్లు, పత్తి, వరి, గోధుమ ఉత్పత్తుల్లో ద్వితీయ స్థానంలోను, నూనె గింజల ఉత్పత్తి, సహజ రబ్బర్ ఉత్పత్తి, కోడిగుడ్ల ఉత్పత్తిలో 4వ స్థానంలోను, చేపల ఉత్పత్తిలో 6వ స్థానంలోను ఉంది.

బియ్యం, తేయాకు ఎగుమతుల్లో మొదటి స్థానంలోను, జనపనార ఎగుమతుల్లో 2వ స్థానంలోను ఉంది.

పై అంశాలన్నింటిని పరిశీలించి గ్రామీణ భారతదేశంలో హరిత విప్లవం (Green Revolution-ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచడం), తెలుపు విప్లవం (శ్వేత) (White Revolution-పాల ఉత్పత్తిని పెంచే కార్యక్రమం), నీలి విప్లవం (Blue Revolution)- చేపలు పెంపక కార్యక్రమం) విప్లవాలను ఒక్క తాటి మీదకు తేగలిగితే, మన దేశంలో దారిద్ర్యాన్ని పారదోలి, సుసంపన్నమైన దేశాన్ని చూడవచ్చు.

### భారతదేశంలో వ్యవసాయ ఉత్పాదకత/ఆహారధాన్యాల దిగుబడి:

వ్యవసాయ రంగంలో ఉత్పాదకతను 'దిగుబడి' (yield) అని కూడా అంటారు. ఒక పంటసాగు చేసిన విస్తీర్ణం, పండిన మొత్తం ఉత్పత్తి మీద స్థూలంగా దిగుబడి ఆధారపడి ఉంటుంది. విత్తనాల నాణ్యత, నీటిపారు

దల సౌకర్యాలు, ఎరువులు, యంత్రాలు, పరికరాలు, భూసారం, యాజమాన్య పద్ధతులు మొదలైన విషయాలు కూడా దిగుబడిని నిర్ణయిస్తాయి. దిగుబడి అంటే సగటున ఒక హెక్టారుకు లేదా ఎకరాకు పండిన పంట పరిమాణం. ఈ సగటు పంటనే 'ఉత్పాదకత' అంటారు. సాధారణంగా మన దేశంలో పంటలను రెండు ప్రధాన వర్గాలుగా విభజిస్తారు. అవి 1) ఆహారపంటలు/ఆహారధాన్యాల ఉత్పత్తి. **ఉదా:** వరి, గోధుమ, జొన్న మొదలైనవి. 2) ఆహారేతర పంటలు/ఆహారేతర పంటల ఉత్పత్తి. **ఉదా:** చెరకు, పత్తి, జనుము, నూనె గింజలు, ఉద్యానవన పంటలు, తోటలు, పండ్లు, పూలు మొదలైనవి.

**ప్రధాన పంటల ఉత్పాదకత/దిగుబడి (ఒక హెక్టారుకు పండిన కేజీలు):**

| పంటలు | 1960-61 | 1980-81 | 2000-01 | 2005-06 | 2008-09 |
|---|---|---|---|---|---|
| 1. వరి | 1,013 | 1,336 | 1,901 | 2,102 | 2,177 |
| 2. గోధుమ | 851 | 1,630 | 2,708 | 2,619 | 2,806 |
| 3. మొత్తం పప్పుధాన్యాలు | 539 | 473 | 544 | 598 | 617 |
| **మొత్తం ఆహారధాన్యాలు** | **710** | **1,023** | **1,626** | **1,715** | **1,857** |
| 4. చెరకు (టన్నుల్లో) | 46 | 58 | 69 | 67 | 66 |
| 5. వేరుశెనగ | 745 | 736 | 977 | 1,187 | 1,169 |
| 6. పత్తి | 125 | 152 | 190 | 362 | 416 |

1960-61 సంవత్సరం హరిత విప్లవానికి ముందు పరిస్థితిని, 1980-81 నుంచి 2008-09 వరకు హరిత విప్లవంతో ప్రభావితమైన పంటల పరిస్థితిని తెలుపుతున్నాయి. ఆహారపంటల ఉత్పాదకతలో హరిత విప్లవ ప్రభావంతో గోధుమ పంట దిగుబడి 1960-61లో 8.51 క్వింటాళ్లు (851 కిలోలు). దీని దిగుబడి 2008-09 నాటికి 28.1 క్వింటాళ్లకు పెరిగింది. అంటే సగటు దిగుబడి 3 రెట్లు పెరిగింది. అన్ని పంటల్లో గోధుమ పంటలో అత్యధిక వృద్ధిరేటు సాధించడం జరిగింది. ఆహారేతర పంటల్లో చెరకు, వేరుశెనగ పంటల దిగుబడి మితంగానే పెరిగింది. పత్తి పంట దిగుబడి 3 రెట్లు పెరిగింది.

**నోట్:** హరిత విప్లవ ప్రభావం వరి, గోధుమ, పత్తి పంటల మీద గణనీయంగా ఉంది. పప్పుధాన్యాలపైన పరిమితంగా ఉంది.

## ప్రధాన పంటల ఉత్పత్తి:

మొత్తం సాగుచేసే భూ విస్తీర్ణం పెరగడం వల్ల, నీటిపారుదల కింద సాగుచేసే భూవిస్తీర్ణం పెరగడం వల్ల, అధిక దిగుబడులు ఇచ్చే వంగడాలను వాడటం వల్ల పంటలు ఉత్పత్తి ఎక్కువైంది.

1960-61 నుంచి 2008-09 మధ్య కాలంలో వరి, గోధుమ, చెరకు, పత్తి పంటల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. గోధుమ పంట ఉత్పత్తి చాలా ఎక్కువగా పెరిగింది. మొత్తం ఆహారధాన్యాల ఉత్పత్తి కూడా గణనీ

యంగా పెరిగింది. మొత్తం మీద గమనించినట్లయితే వేరుశెనగ ఉత్పత్తిలో పెరుగుదల తక్కువగా ఉంది.

**2000 సంవత్సరం నుంచి మొత్తం ఆహారధాన్యాల ఉత్పత్తి (మిలియన్ టన్నుల్లో):**

ప్రధాన పంటల ఉత్పత్తి (మిలియన్ టన్నుల్లో)

| పంటలు | 1960-61 | 1980-81 | 2000-01 | 2005-06 | 2008-09 |
|---|---|---|---|---|---|
| 1. వరి | 34.6 | 53.6 | 85.0 | 91.8 | 99.4 |
| 2. గోధుమ | 11.0 | 36.3 | 69.7 | 69.4 | 77.6 |
| 3. మొత్తం పప్పుధాన్యాలు | 12.7 | 10.6 | 11.0 | 13.4 | 14.2 |
| **మొత్తం ఆహారధాన్యాలు** | **82.0** | **129.6** | **196.8** | **208.8** | **229.9** |
| 4. చెరకు | 110.0 | 154.2 | 296.0 | 281.2 | 289.2 |
| 5. వేరుశెనగ | 4.8 | 5.0 | 6.4 | 8.0 | 7.3 |
| 6. పత్తి (బేల్స్‌లో) | 5.6 | 7.0 | 9.5 | 18.5 | 23.3 |

దేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తిలో పెరుగుదల కన్పిస్తుంది. కాని ఇది ఒడిదుడుకులతో కూడుకుని ఉంది. అంటే ఒక సంవత్సరం పెరుగుతూ మరొక సంవత్సరం తగ్గుతూ ఉంది. ఇది 2009-10లో 233.9 మిలియన్ టన్నులకు పెరిగింది.

| సంవత్సరం | ఆహారధాన్యాల ఉత్పత్తి (మిలియన్ టన్నుల్లో) |
|---|---|
| 2000-01 | 196.8 |
| 2001-02 | 212.9 |
| 2002-03 | 174.8 |
| 2003-04 | 213.2 |
| 2004-05 | 198.4 |
| 2005-06 | 208.8 |
| 2006-07 | 217.3 |
| 2007-08 | 230.67 |
| 2008-09 | 229.9 |
| 2009-10 | 233.9 |

దేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తిని 210 మిలియన్ టన్నుల నుంచి 420 మిలియన్ టన్నులకు పెంచడానికి నిత్యహరిత విప్లవానికి శ్రీకారం చుట్టాలని జాతీయ వ్యవసాయ కమిషన్ అధ్యక్షుడు ఎం.ఎస్. విశ్వనాథన్ పిలుపునిచ్చారు.